teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 334 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 18 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలోని 37 కార్పోరేషన్లకు చైర్మెన్లను నియమించిన ప్రభుత్వం

నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని 37 కార్పోరేషన్లకు ప్రభుత్వం చైర్మెన్లను నియమించింది. ఈ నెల 14నే కార్పోరేషన్లకు చైర్మెన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సమాచారం. గత ఏడాది నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి పోలింగ్ జరిగింది.ఈ పోలింగ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం

మిగతా 2 లో

## వంద రోజుల్లో "కాంగ్రెస్" వంద తప్పులు

పదేళ్ల తర్వాత రైతులకు తిప్పలు

కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద ప్రశ్నలు

మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్



2

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన ఈటల రాజేందర్

ప్రధాని మోదీ గురించి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరికలు



2



# ఎండాకాలం చల్లటి కబురు

నాలుగురోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు

ఉరుములు మెరుపులతో గాలులు వీచే అవకాశం

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ శాఖ



ఎండలు ముదురుతున్న వేళ హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి వార్త చెప్పింది. రానున్న నాలుగు రోజులు తెలంగాణలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం బులిటెన్ విడుదల చేసింది.

తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే ఉత్తర తెలంగాణలో పలు చోట్ల వర్షం కురిసింది. ఉపరితల ద్రోణి ఎఫెక్ట్‌తో హైదరాబాద్ సహా తెలంగాణలో వాతావరణం కొంత చల్లబడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కొనసాగుతుండటం వల్ల రాగల

మిగతా 2 లో

## ఇవాలే పార్టీలో చేరికలకు గేట్ ఓపెన్ చేశాం

రైతు భరోసాపై ఆందోళన వద్దు : సీఎం రేవంత్ రెడ్డి

కొండలు, గుట్టలు, లేఅవుట్లకు రైతు భరోసా ఇచ్చేది లేదు

ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే విషయాలు బయటపడతాయి



తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఇవాళ ఉదయమే గేట్ ఓపెన్ చేశాం. పార్టీలో చేరికలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 100 రోజుల పాలనపై హైదరాబాద్ లో మీట్ ది ప్రెస్ లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, నా రాజకీయం ఏంటో చూపిస్తానన్నారు. బీఆర్ఎస్

మిగతా 2 లో

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

కిషన్‌రెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్న ఆరూరి

ఇన్నాళ్లు ఎమ్మెల్యేగా రాష్ట్రంలో కోసం సేవ చేశా.. ఇక దేశం కోసం పని చేస్తా : ఆరూరి



తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఆదివారం బీజేపీలో చేరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. కాగా, ఆరూరి రమేశ్ వరంగల్ పార్లమెంట్ సీటును

మిగతా 2 లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితదే కీలక పాత్ర

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో వెలుగులోకి వస్తున్న అనూహ్య విషయాలు

దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ అధికారులు

తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అనూహ్య విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే కేసులో కేసు దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఢిల్లీకి తరలించి శనివారం కోర్టులో ప్రవేశపెట్టింన



మిగతా 2 లో



## కాపీయింగ్‌కు పాల్పడితే డిబార్

పదో తరగతి పరీక్షల విద్యా శాఖ హెచ్చరికలు జారీ

ప్రశ్నాపత్రాలు తారుమూరు కాకుండా పటిష్ట చర్యలు

ప్రశ్నపత్రం ప్రతి పేజీపై హాల్ టికెట్ల నంబర్లు రాయాలని అధికారులు సూచనలు

పరీక్షలు రాసే విద్యార్థులకు "తీన్మార్ న్యూస్" ప్రత్యేక సూచనలు

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణలో నేటి నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు ప్రశ్నాపత్రాలు తారుమూరు కాకుండా, కాపీయింగ్ కు వీలు లేకుండా ఉండేందుకు పటిష్ట చర్యలు తీసుకోనుంది. ప్రశ్నపత్రం ఇవ్వగానే ప్రతి పేజీపై విద్యార్థులు హాల్ టికెట్ల నంబర్లు రాయాలని అధికారులు

మిగతా 2 లో

## బీఆర్ఎస్ లో చేరనున్న డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

కేసీఆర్ సమక్షంలో చేరిక

నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): బహుజన సమాజ్ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆదివారం రాత్రి ప్రకటించారు. హైదరాబాదులో వందలాదిమంది ఆయన శ్రేయోభిలాషులు,ఆప్తులు, అభిమానులందరితోచాలాదీర్ఘంగా మేధోమథనం జరిపిన అనంతరం కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ విశాల

మిగతా 2 లో

## ఎలక్టోరల్ బాండ్ లపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం

బాండ్ ల సమర్పణపై ఎస్బీఐకి సుప్రీం కోర్టు మొట్టికాయలు

ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే బీఆర్ఎస్ కు 1300 కోట్ల నిధులు



2

# ఎండాకాలం చల్లటి కబురు

**మొదటి పేజీ తరువాయి**

24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్ సహా రాష్ట్రంలో మోస్తరు నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ పేర్కొంది. మరోవైపు.. ఉత్తర తెలంగాణలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. నిజామాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఆదివారం వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇక సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. మంగళవారం నాడుమహబూబాబాద్, వరంగల్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో కూడా వర్షం పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, వరంగల్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలకు బుధవారం వర్ష సూచన ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు పసుపు రంగు సూచిక జారీ చేస్తున్నట్టు హెచ్చరించింది. వర్షాల కురిసే అవకాశం ఉండటంతో వచ్చే 4 రోజులు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మినహా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలలోపే నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# వంద రోజుల్లో "కాంగ్రెస్" వంద తప్పులు

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తైంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారంతో 100 రోజుల పాలనను పూర్తి చేసుకున్నారు. అయితే, దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. వంద రోజుల్లో వంద తప్పులు.. పదేళ్ల తర్వాత రైతులకు తిప్పలు. 4 కోట్ల తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన అబద్ధాల హస్తం అంటూ మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైంది. రైతుభరోసా కింద రూ.15 వేలు ఇంకెప్పుడు.. అని కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద ప్రశ్నలు సంధించారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): బీజేపీ నేత ఈటల రాజేందర్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. ప్రధాని మోదీ గురించి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. లేదంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని అన్నారు. నాచారం డివిజన్ లో కాలనీ సంఘాలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈమధ్య కాలంలో నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెలరోజుల్లోనే రెండు నాల్కలధోరణితో మాట్లాడుతున్నారు. మోదీగారు మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారు అని చెప్పిన సీఎం మళ్లీ మోదీ ఏంది అని మాట్లాడుతున్నారు. కేసీఆర్ కూడా అలానే మాట్లాడారు. ఆయనకు పట్టిన గతే మీకు పడుతుంది. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరు. కేసీఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారు అని విమర్శించిన వీరు కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్. పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారు..
రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుంది. ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావు. నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారు అని మర్చిపోకు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చిన ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన గెలిచేది బీజేపీనే అని ప్రజల ఆశీర్వాదం మాకే ఉంటుంది అని ఈటల రాజేందర్ అన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితదే కీలక పాత్ర

**మొదటి పేజీ తరువాయి**

విషయం తెలిసిందే. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం కవితకు వారం రోజుల రిమాండ్ విధించింది. కవితను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితదే కీలక పాత్ర అని అధికారులు అభియోగం మోపారు. కేసులో ఎక్కడ తాను దొరికిపోతానోనని కీలక ఆధారాలను సైతం నాశనం చేసినట్లుగా గుర్తించామని తెలిపారు. అందుకు సంబంధించిన ఆధారాలను కోర్టుకు అందజేశారు. ఈ మొత్తం స్కాంలో కవిత ఇతర వ్యక్తులతో కలిసి రూ.100 కోట్ల అవినీతికి కుట్ర పన్నినట్లు ఈడీ తన కస్టడీ పిటిషన్‌లో ప్రస్తావించింది. బ్యాంకు లావాదేవీల్లో కవిత అన్నీ తానై వ్యవహరించిందని పేర్కొన్నారు. ఇండో స్పిరిట్స్‌ని తన గుప్పిట్లో పెట్టుకుని తద్వారా రూ.192.8 కోట్ల అక్రమంగా డబ్బు ఆర్జించిందని అభియోగం మోపింది. 2021–22 మద్యం పాలసీ అమలులో చట్టవిరుద్ధంగా ప్రయోజనం పొందేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు లంచం కూడా ఇచ్చినట్లుగా తేలింది. అరుణ్ పిళ్లై అనే బినామీ ద్వారా ఇండో స్పిరిట్స్‌లో ఆమె భాగస్వామిగా ఉన్నారు. పెట్టిన పెట్టుబడిని ఆధారంగా చేసుకుని అక్రమంగా ఆదాయాన్ని ఆర్జించేందకు ఆమె ప్రయత్నించిందంటూ ఈడీ అధికారులు కోర్టుకు వాస్తవానికి కవిత రూ.100 కోట్ల పీవోసి బదిలీలో ఆమె సిబ్బంది, సహచరులు అభిషేక్ బోయిన్‌పల్లి, బుచ్చిబాబుతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులకు చెల్లించిందని ఈడీ వివరించింది. అదేవిధంగా లిక్కర్ పాలసీ రూపకల్పనలో అంతర్గతంగా కవిత పాల్గొందని అధికారులు ప్రస్తావించారు. ఎమ్మెల్సీ కవితతో పాటు సౌత్ గ్రూప్‌లోని సభ్యులు శరత్‌రెడ్డి, మాగుంట రాఘవ్ శ్రీనివాసుల రెడ్డి ఆప్ అగ్ర నేతలతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. అందుకు రూ.100 కోట్లు వరకు అక్రంగా చెల్లించి ప్రతిఫలంగా ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అమలులో అక్రమంగా లబ్ధి పొందారని ఈడీ తమ కస్టడీ పిటిషన్‌లో వెల్లడించింది.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

**మొదటి పేజీ తరువాయి**

ఆశిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భంగా అమిత్ షాను కలిసి ఆ సీటులో కర్చీఫ్ కూడా వేశారు. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం అయిన వరంగల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆరూరి పోటీలో ఉండనున్నారు. పార్టీలో చేరిన అనంతరం ఆయన మాట్లాడుతూ తాను వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఎన్నికై గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరి స్వరాష్ట్రాన్ని సాకారం చేసుకున్నామని తెలిపారు. ఇన్నాళ్లు ఎమ్మెల్యేగా రాష్ట్రంలో కోసం సేవ చేశానని, ఇక ముందు దేశం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పని చేసేందుకు బీజేపీలో చేరుతున్నట్లుగా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అర్థిక రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని తెలిపారు. ఏళ్లుగా నలుగుతున్న అయోధ్య రామ మందిరాన్ని నిర్మించారని తెలిపారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కాబోతోందని అన్నారు. ఓ సామాన్య కార్యకర్తగానే తాను బీజేపీలోకి వస్తున్నట్లు రమేష్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరనున్న డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

**మొదటి పేజీ తరువాయి**

ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వాన్ని కాపాడడం కోసం, రాజ్యాంగ రక్షణ కోసం, బహుజనుల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరబోతున్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలో చేరినా బహుజన మహనీయుల సిద్దాంతాన్ని గుండెలో పదిలంగా దాచుకుంటానని తెలిపారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నాగర్ కర్నూల్ బరిలో నిలువనున్నారు. పార్టీలో చేరిన అనంతరం ఆయన అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉంది.

# కాపీయింగ్‌కు పాల్పడితే డిబార్

**మొదటి పేజీ తరువాయి**



సూచించారు. అదేవిధంగా కాపీయింగ్ కు పాల్పడితే డిబార్ తప్పదని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు ఇప్పటివరకు అమల్లో ఉన్న ఐదు నిమిషాల నిబంధనను ఎత్తివేసింది. కాగా రేపు ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

**పరీక్షలు రాసే విద్యార్థులకు "తీన్మార్ న్యూస్" ప్రత్యేక సూచనలు**

- ప్రశ్నపత్రం ఇచ్చిన తర్వాత ప్రశ్నల్ని పూర్తిగా చదవండి. అడిగిన ప్రశ్నకు సమాధానం ఎంత వరకు రాయాలో నిర్ణయించుకోండి.
- ప్రశ్నకు సమాధానం రాసేముందు ప్రశ్న నంబర్ ను తప్పక రాయాలి.
- ప్రశ్నపత్రం చదివాకా మొదట సులభంగా ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయాలి.
- జవాబులు రాసేటప్పుడు పెద్దగా వ్యాసంలా (వ్యాసంలా రాయడం వల్ల దిద్దేవారికి అసహనం కలగడమే కాకుండా మీ పరీక్ష సమయం వృధా అయ్యే అవకాశం లేకపోలేదు) కాకుండా పాయింట్ల రూపంలో మరియు సైడ్ హెడ్డింగ్‌లను రూపంలో రాస్తే ప్రయోజనం.
- జవాబుకు.. జవాబుకు మధ్య 2 లైన్లు అలాగే పేరాకు.. పేరాకు మధ్య 1 లైను ఏం రాయకుండా వదిలేయడం మంచిది.
- సాధ్యమైనంతగా జవాబులు రాయడంలో అక్షర దోషాలు లేకుండా జాగ్రత్త పడండి.
- స్కోర్ పెంచే పార్ట్ బి (బిట్ పేపర్) లో ముఖ్యంగా కొట్టివేతలు, దిద్దడం చేయకుండా జాగ్రత్త వహించండి.
- ఏ సమాధానం రాసేప్పుడైనా ఒత్తిడికి గురికాకండి.
- ఒక పూర్తి విద్యా సంవత్సరంలో నేర్చుకుందే రాయబోతున్నామని గుర్తుంచుకోండి.
- పరీక్ష హాలులో నిశ్శబ్దాన్ని పాటిస్తూ.. అలాగే ఇతరులతో మాట్లాడకుండా ఏకాగ్రత్తతో ఉండండి.
- పరీక్షకు వెళ్లే ముందు ఒక్కసారి మీకు ఉండవల్సిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్లు ఇతర పరికరాలు విధిగా చెక్ చేయనుకోండి.

# రెడ్డిలల్ల సీఎం అయ్యే ఛాన్స్ రేవంత్ రెడ్డి ఒక్కడికే ఉంది

## పదేండ్ల కిందటే ఈ విషయం చెప్పా : మాజీ మంత్రి మల్లారెడ్డి



తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అవుతారని మొదట తానే చెప్పానని గుర్తు చేసుకున్నారు. పదేళ్ల కిందట 2014లోనే తాను ఈ విషయం చెప్పానని అన్నారు. ఆ సమయంలో ఓసారి బొల్లారంలోని తోట ముత్యాలమ్మ దేవాలయంలో ఓ కార్యక్రమం జరిగిందని గుర్తు చేసుకున్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న తోట ముత్యాలమ్మ దేవాలయంలో ఇచ్చిన విందుకు హాజరైనప్పుడు తాను స్వయంగా రేవంత్ రెడ్డితో మాట్లాడానని అన్నారు. నువ్వు కచ్చితంగా సీఎం అవుతావని తాను ఆనాడే ఈ విషయం రేవంత్ రెడ్డికి చెప్పినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కంటోన్మెంట్ జయానగర్ కాలనీలోని తన కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. తాను బీఆర్ఎస్ లోనే ఉంటానని అన్నారు. మరో పార్టీలో చేరేది లేదని స్పష్టం చేశారు. గతంలో రేవంత్ రెడ్డిపై తొడగొట్టి తాను వ్యాఖ్యలు చేశానని మల్లారెడ్డి అన్నారు. ఆ వ్యాఖ్యలు కేవలం రాజకీయపరంగా మాత్రమే అని.. ఎలాంటి వ్యక్తిగత విభేదాలు తమ మధ్య లేవని చెప్పారు. తాము అందరం తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఎంతో స్నేహంగా మెలిగేవారమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు భద్రారెడ్డి ఎంపీగా పోటీ చేయడం కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. అతను ఏ పార్టీ నుంచి పోటీ చేసినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అవుతాడని.. రెడ్డిలల్ల సీఎం అయ్యే ఛాన్స్ రేవంత్ రెడ్డికి ఒక్కడికే ఉందని పదేండ్ల కిందటే చెప్పా, నాకు రేవంత్ రెడ్డికి ఎలాంటి గొడవలు లేవు, ఎంత తిట్టుకున్నా రాజకీయపరంగానే మా మధ్య గొడవ. నా కొడుకు భద్రారెడ్డి మల్కాజ్గిరి ఎంపీ టికెట్ కోసం బీజేపీ, కాంగ్రెస్ల నుంచి ప్రయత్నాలు చేసిన మాట వాస్తవమే అని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు.

# కవిత బాగోగులు తెలుసుకునేందుకు ఈడీ కార్యాలయానికి వెళ్లిన అన్న, బావ

## ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కవితను నేడు ఈడీ విచారించునుది



తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా కవితను ఏడు రోజుల కస్టడీకి ఇచ్చేందుకు కోర్టు అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం కవిత బాగోగులు తెలుసుకునేందుకు గాను ఆమె సోదరుడు మాజీ మంత్రి కేటీఆర్, బావ మాజీ మంత్రి హరీష్ రావు ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వెళ్లారు. అనంతరం వారిద్దరూ కవితతో మాట్లాడారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న కవితను కలిసేందుకు కోర్టు అనుమతిచ్చిన విషయం తెలిసిందే. సోమవారం ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కవితను ఈడీ విచారించనుంది. అందుకు సంబంధించిన క్వశ్చనెయిర్ కూడా అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారని తెలుస్తోంది. కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలిపి ఈడీ అధికారులు విచారించనున్నారు. అదేవిధంగా విచారణకు కవిత భర్త అనిల్‌కు ఇప్పటికే నోటీసులు అందడంతో ఆయన కూడా విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# ఎలక్టోరల్ బాండ్ లపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం




తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకు వ్యక్తులు రహస్యంగా ఫండ్స్ ఇచ్చే ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌ను దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. ఎలక్టోరల్ బాండ్స్ జారీ చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఆ వివరాలను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ పథకం కింద ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు వచ్చిన నిధుల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ అఫిషియల్ వైబ్ సైట్‌లో పొందుపర్చింది. అయితే, 2019 ఏప్రిల్‌కు ముందు వివరాలు అందకపోవడంతో ఈసీ వాటిని బహిర్గతపర్చలేదు. దీంతో ఎస్బీఐకి సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసింది. తాము ఆదేశించినప్పటికీ ఈసీకి పూర్తి వివరాలు ఎందుకు సమర్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలక్టోరల్ బాండ్ల పూర్తి వివరాలను మార్చి 17వ తేదీలోగా సమర్పించాలని ఎస్బీఐని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎస్బీఐ ఆదివారం సీల్డ్ కవర్‌లో ఎలక్టోరల్ బాండ్ల పూర్తి వివరాలను సుప్రీంకోర్టు అందజేసింది. ఎస్బీఐ అందించిన తాజా వివరాలను ఈసీ అధికారిక వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేసింది. ఈ క్రమంలో ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ ద్వారా 2018 అక్టోబర్ నుండి 2023 నవంబర్ వరకు బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఫండ్స్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు ఐదు సంవత్సరాల్లో రూ.1322 కోట్ల ఫండ్స్ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. 2022 బీఆర్ఎస్ ప్లీనరీలో బీఆర్ఎస్ పార్టీకి 1000 కోట్ల ఆస్తులు ఉన్నాయని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. కేసీఆర్ 1000 కోట్లు అని చెప్పినప్పటికీ ఒక్క ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే ఆ పార్టీకి 1300 కోట్లకు పైగా నిధులు రావడం గమనార్హం.

# రాష్ట్రంలోని 37 కార్పోరేషన్లకు చైర్మెన్లను నియమించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

కోసం ఇంతకాలం పనిచేసిన ఆ పార్టీ నేతలకు కార్పోరేషన్ చైర్ పర్సన్ పదవులను కట్టబెట్టారు. ఇంకా మరికొందరికి కూడ పదవులు దక్కనున్నాయి.

**కార్పోరేషన్ చైర్మెన్ పదవులు పొందిన వివరాలు**

1.నూతి శ్రీకాంత్ (బీసీ ఆర్థిక సంస్థ)
2.శివసేనా రెడ్డి (తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ)
3.గుర్నాథరెడ్డి(పోలీస్ గృహ నిర్మాణ సంస్థ)
4.పటేల్ రమేష్ రెడ్డి( టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్)
5.రాయల నాగేశ్వరరావు (గిడ్డంగుల సంస్థ)
6.నేరేళ్ల శారద( మహిళా కమిషన్)
7.ఎన్. ప్రీతమ్ ( ఎస్ సీ కార్పోరేషన్)
8.బెల్లయ్య నాయక్( గిరిజన సహకార ఆర్థిక సంస్థ)
9.రియాజ్ (గ్రంథాలయ పరిషత్)
10.మెట్టు సాయికుమార్(మత్స్య సహకార సంఘాల సమాఖ్య)
11.జగదీశ్వరరావు( ఇరిగేషన్ డెవలప్ మెంట్)
12. జంగా రాఘవరెడ్డి( ఆయిల్ ఫెడ్)
13.అనిల్ (మైనింగ్ కార్పోరేషన్)
14. జ్ఞానేశ్వర్ (విజయా డెయిరీ)
15. ఎం.విజయబాబు ( రాష్ట్ర సహకార గృహ నిర్మాణ సమాఖ్య)
16. బంద్రు శోభారాణి( మహిళా సహకార అభివృద్ధి సంస్థ)
17.నిర్మల (పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ)
18.ఎం. మోహన్ రెడ్డి( రాష్ట్ర సహకార యూనియన్)
19. ఎస్. అన్వేష్ రెడ్డి( విత్తనాభివృద్ధి సంస్థ)
20.కాసుల బాలరాజు ( ఆగ్రోస్ సంస్థ)
21.జనక్ ప్రసాద్( కనీస వేతన సలహా మండలి)
22. ఎం. వీరయ్య (వికలాంగుల సంస్థ)
23.మల్‌రెడ్డి రాంరెడ్డి ( రోడ్డు అభివృద్ధి సంస్థ)
24.పి. వీరయ్య( అటవీ అభివృద్ధి సంస్థ)
25.చల్లా నరసింహారెడ్డి (అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ)
26.ఎన్. సత్యనారాయణ ( హస్తకళల సంస్థ)
27.ఎం.ఎ. జబ్బార్ (మైనార్టీ ఆర్థిక సంస్థ)
28.కాల్వ సుజాత (వైశ్య సంస్థ)
29.కె.నాగు (గిరిజన సహకార, ఆర్థిక ఆర్థికాభివృద్ధి సంస్థ)
30.ఎ. ప్రకాష్ రెడ్డి (రాష్ట్ర ట్రేడింగ్ ప్రమోషన్ కార్పోరేషన్)
31.జైపాల్ (అత్యంత వెనుకబడిన వర్గాల అభివృద్ధి సంస్థ)
32.ఎన్. గిరిధర్ రెడ్డి (ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ)
33. ఎం.ఎ. ఫహీం(తెలంగాణ ఫుడ్స్)
34. మన్నె సతీష్ ( రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ అభివృద్ధి సంస్థ)
35.పి. అలేఖ్య (సంగీత నాటక అకాడమీ)
36.కె. నరేందర్ రెడ్డి (శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ)
37.వెంకట్రాంరెడ్డి( కాకతీయ అర్బన్ అభివృద్ధి సంస్థ)

గత ఏడాది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పోరేషన్ చైర్ పర్సన్ పదవుల్లో బీఆర్ఎస్ నేతలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. దరిమిలా ఈ కార్పోరేషన్లకు కాంగ్రెస్ సర్కార్ కొత్తవారిని నియమించింది.

# ఇవాలే పార్టీలో చేరికలకు గేట్ ఓపెన్ చేశాం

**మొదటి పేజీ తరువాయి**

ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ రంజిత్ రెడ్డి ఆదివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి గేట్ ఓపెన్ చేశామన్నారు. రైతు భరోసాపై ఆందోళన వద్దన్న సీఎం రేవంత్ రెడ్డి గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు ఇవ్వమని స్పష్టం చేశారు. అధికారులపై కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు. తప్పు చేసిన అధికారులు మాత్రం విచారణ ఎదుర్కోవాలన్నారు. అధికారులపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టమన్నారు. ఎన్నికల సమయంలో కాస్త ఒడిదుడుకులు ఉంటాయన్న సీఎం రేవంత్ రెడ్డి. లోక్ సభ ఎన్నికల తర్వాత రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుందన్నారు. ఇవాళే గేట్లు ఓపెన్ చేశామని, అవతల ఖాళీ అయితే ఆటోమేటిక్ గా గేట్లు క్లోజ్ అవుతాయన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన రిటైర్డ్ అధికారుల జాబితా సిద్ధం చేస్తున్నామన్నారు. అవసరంలేని వాళ్లను తొలగిస్తామన్నారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే విషయాలు బయటపడతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తప్పులకు కారణమైన ఎవరినీ వదిలిపెట్టమన్నారు. కొండలు, గుట్టలు, లేఅవుట్లకు రైతు భరోసా ఇచ్చేది లేదన్నారు. నిధుల దుర్వినియోగం జరగకుండా అన్ని చర్యలు చేపడతామన్నారు. నిధుల దుబారా, ఆర్భాట ఖర్చులు పెట్టమన్నారు. జీఎస్టీ ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి రాష్ట్ర ఆదాయం పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.